కర్నూలు | నంద్యాల వార్త

30 నవంబర్ 2022 బుధవారం పేజీలు 4

విద్యార్థిని కిడ్నాప్ కలకలం..!

- చాక చక్యంగా చేదించిన పోలీసులు - కథ సుఖాంతం

కొలిమిగుండ్ల, నవంబరు 29, ప్రభాతవార్త మండలంలోని బందార్లపల్లె ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థినిని ఇద్దరు అగంతకులు కిడ్నాప్ చేశారన్న విషయం మండలంలో తీవ్ర కలకలం రేపింది. అయితే కొలిమిగుండ్ల ఎస్ఐ హరినాథరెడ్డి, కోవెలకుంట్ల సిఐ నారాయణరెడ్డి చాకచక్యంగా వ్యవహరించి, కిడ్నాప్ కథను సుఖాంథం చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే బందార్లపల్లె ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యనభ్యసిస్తున్న ఉషా అనే చిన్నారిని, మీ అవ్వ కింద పడింది వెళ్దాం పద అంటూ ఇరువురు అగంతకులు బైక్‌పై ఎక్కించుకున్నారు. ఇంతలో అక్కడే వున్న ఉపాధ్యాయులు విద్యాసాగర్ ఎవరు మీరు అని వెంబడించే లోపే వారు బండి స్టార్ట్ చేసుకుని వెళ్లిపోయారు. దీంతో ఉపాధ్యాయుడు వెంటనే విషయం కొలిమిగుండ్ల పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఎస్ఐ రమేష్‌రెడ్డి, విషయం కోవెలకుంట్ల సిఐ గారికి తెలిపి మోటార్‌బైక్ వెళ్లిన రూట్‌పై నిఘా పెట్టారు. పోలీసులు వెంబడించారు. దీంతో దిక్కుతోచని అగంతకులు చిన్నారి తాడిపత్రిలో ఒ ఇంటిలో వుంచి, అక్కడి నుండి పరారయ్యారు. దీంతో ముందుగా పోలీసులు చిన్నారి ఉషాని తల్లి శివకుమారికి అప్పగించడంతో అనందం వ్యక్తం చేశారు. మరోవైపు పోలీసులు నిందితులు మేరీ, షేక్‌అబ్దుల్ ను అదుపులోకి తీసుకొని, కిడ్నాఎ కు వాడిన మోటార్‌సైకిల్‌ను స్వాధీనం పర్చుకున్నారు. పోలీసులు చాక చక్యంగా వ్యవహరించి, కిడ్నాప్ కథ సుఖాంథం చేయడంతో పలవురు సంతోషం వ్యక్తం చేస్తూ, పోలీసులను అభినందించారు. కాగా నిందితురాలు మేరీ భర్త, చిన్నారి తల్లితో చనువుగా వుంటున్నాడన్న కోపంతోనే చిన్నారిని కిడ్నాప్‌కు పాల్పడినట్లు పోలీసులు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. ఈమేరకు శివకుమారి పిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నారు.

అభివృద్ధి బాటలో.. ప్యాపిలి మండలం..!

: గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు
: బుగ్గన హయంలో వేగంగా సాగుతున్న అభివృద్ధి
: కోట్లాది రూపాయల నిధులను కేటాయించిన బుగ్గన
: మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్ల నిర్మాణాలు
: సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడ సమాన ప్రాధాన్యత ఇస్తే ప్రాంతాల అభివృద్ధి జరుగుతుంది. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధిని నాయక శిఖామణులు అటకెక్కిస్తున్నారు. గ్రామాలాభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు, ఎన్నికల సమయంలో గెలుపు కోసం అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత నేరవేర్చక పోవడం వంటి పరిస్థితులు నేటి రాజకీయాలల్లో సహజమైంది.అంతే కాకుండ అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులను కేటాయింపులు ప్రకటనలకు పరిమితం చేసి కాలాయాపన చేస్తున్న నాయకులు కూడ ఉన్నారు. అయితే కోంతమంది నాయకులు మాత్రం రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నారు. మారుమూల ప్రాంతమైన ప్యాపిలి మండలం దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచింది. కొండ ప్రాంతంగా గుర్తింపు ఉన్న పై పల్లెల్లో మచ్చుకైనా అభివృద్ధి కనిపించని పరిస్థితులు నెలకోన్నాయి. ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ప్యాపిలి మండలంలోని పల్లెసీమల్లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రభాతవార్త కథనం.

ప్యాపిలి,ప్రభాతవార్త: 2లో

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందాం..

- కాలినడకన పట్టణంలో పర్యటించిన కలెక్టరు, ఎస్పీ ..

నంద్యాల, నవంబరు 29, ప్రభాతవార్త: నంద్యాల పట్టణ సుందరీకణలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పక్కా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఆర్‌అండ్‌బి, మున్సిపల్ జాతీయ రహదారి అధికారులను అదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి అటోనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఐటిసి సెంటర్, బొమ్మలసత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి, రైతునగరం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి కాలినడకన జిల్లా అసుపత్రి వరుకు సాయిబాబానగర్ అర్చి నుంచి కెసికెనాల్ కార్యాలయం వరకు కాలినడకన పరిశీలించారు. టెక్కె, వ్యవసాయ మార్కెట్, చిన్నచెరువుకట్ట, బస్టాండ్‌సమీపంలోని విక్టోరియా రీడింగ్‌రూం, పశుసంవర్థక కార్యాలయం తదితర ప్రాంతాలను కలెక్టరు క్షేత్రస్థాయిలో కలియతిరిగి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై స్వయంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు జారీచేశారు. రోడ్ల నాణ్యతను పరిశీలించారు. జనరల్ ఆసుపత్రి సమీపంలోని ఖాళీ ప్రదేశంలో అంబులెన్స్‌లు పార్కింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈప్రాంతాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి ఆమేరకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. చిన్నచెరువు దగ్గర ఉన్న ఏపీ టూరిజం రెస్టారెంట్‌ను పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని పట్టణ ప్రజలు

అహ్లాదాన్ని అస్వాదించే రితీలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని విక్టోరియా రీడింగ్ రూంను పరిశీలించి సంబంధిత దస్త్రాన్ని సర్క్యులేట్ చేయాలని ఆర్డీఓ శ్రీనివాసులు కలెక్టరు అదేశించారు. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సుస్థిరాభివృద్ధికి కృషి చేయాలి

: జిల్లా స్థాయి టిఓటిల శిక్షణలో జిల్లా కలెక్టర్ పిలుపు

కర్నూలు జిల్లా పరిషత్, నవంబర్ 29, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు జిల్లాలోని పంచాయతీరాజ్ అధికారులు, ఎంపిడిఒలు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పరిషత్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జడ్పీ సిఈఒ జి.నాసరరెడ్డి అధ్వర్యంలోగ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 20203-24కు తయారు చేయడానికి రెండు రోజుల టిఓటిలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అథితులగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి చెందాలంటే 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రస్తుతం మనకున్న నవరత్నాల పథకాలు, ఉపాధి హామీ పథకం, నాడు-నేడు,జలజీవన్ మిషన్, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా పని చేయాలని తెలిపారు. పంచాయతీ అధికారులు గ్రామాల్లోతమ వంతు బాధ్యతగా భావించి పని చేయాలని సూచించారు. జడ్పీ చైర్మన్

వై.పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలు ఆర్థిక అభివృద్ధిచెందాలంటే అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం వేసుకుని పని చేయాలన్నారు. పంచాయతీల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు, సెల్‌టవర్ల ద్వారాపంచాయతీల ఆదాయం పెంచుకోడానికి అవకాశముందన్నారు.వచ్చిన ఆదాయం ఏ విధంగా ఖర్చు చేసుకోవాలో పంచాయతీ సెక్రెటరీ, సర్పంచి, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు ప్రజలతో చర్చించుకోవాలన్నారు. జడ్పీ సిఈఒ జి.నాసర రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీలో వైఎస్ఆర్ క్రాంతి పథకం, ఉపాధిహామీ, ఫారెస్టు, పంచీయతీరాజ్, నీటిసరఫరా తదితర శాఖల అధికారులందరూ తమ కార్యాచరణను రూపొందించడంలో మమేకం కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజు నాయుడు, పి.ఆర్ ఎస్.ఈ కె.సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ జెడి ఎల్.వరలక్ష్మి, ఐసిడిఎస్ పిడి జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఎంపిడిఓ, ఇఓఆర్‌డి, ఒక పంచాయతీ కార్యదర్శి,

సొంత చిన్నానని చంపినా..

నోరు మెదపలేని ముఖ్యమంత్రి

- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ

ఆదోని,నవంబరు 29, ప్రభాతవార్త : మాజీ మంత్రి వివేకా హత్య కేసు విచారణను తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయటంపై సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ ప్రశ్నించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ హంతకుల పక్షాన ఏపి సిఎం ఉన్నారని వివేకా కూతురు సునీతతో పాటు సొంత చెల్లి షర్మిల కూడా ప్రకటించారన్నారు. సాక్ష్యాలు ధ్వంసం చేశారని సుప్రీం కోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలు, తాడేపల్లి ప్యాలెస్ ప్రమేయాన్ని బహిర్గతం చేసినట్లయిందని తెలిపారు. జగన్ మోహన్‌రెడ్డి బ్యాచ్ పథకం ప్రకారమే గొడ్డలి పోటుని గుండెపోటుగా మార్చారని సుప్రీం కోర్టు వ్యాఖ్యలతో తేటతెల్లమైందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి సొంత తల్లి,చెల్లికే ప్రాథమిక హక్కులు లేనప్పుడు ఇక సామాన్యులకెలా ఉంటాయనేది సుప్రీం కోర్టు చెప్పకనే చెప్పినట్లయిందన్నారు. పరిటాల రవి హత్య కేసు నింధితుల్ని పథకం ప్రకారం చంపిచినట్లే వివేకా హత్య కేసు సాక్షుల్ని మట్టుపెడుతున్నారని మండిపడ్డారు. హత్య కేసు ప్రధాన నింధితుడు అవినాష్‌రెడ్డిని కాపాడుతున్న జగన్‌కి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. అవినాష్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని గడిసె కృష్ణమ్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, టిడిపి రాష్ట్ర బిసి సెల్ నాయకులు వడ్డేమాన్ గోపాల్,ఆదోని మండల మాజీ ఎంపిపి మురళీ,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,తెదేపా నాయకులు శ్రీనివాసులు,ఎండి హుస్సేన్, విజయ్‌కుమార్, గోవిందయ్య,పూల బసీర్,తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రైతన్నల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త : రైతన్నల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని మణేకుర్తి గ్రామానికి చెందిన రైతు రాజన్న గ్రూపుకు చెందిన వైఎస్సార్ యంత్రసేవ పథకం కింద ట్రాక్టర్‌ను మల్లికార్జున అనే రైతుకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతన్నలకు పెద్దపీట వేశారన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని భావించిన మహానేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. తండ్రి అడుగుజాడల్లో తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో రైతన్నలకు పెద్దపీట వేశారన్నారు. వైఎస్సార్ యంత్రసేవ పథకం కింద ప్రతి గ్రామంలో ఐదుగురు రైతుమిత్ర గ్రూపులకు రూ.15లక్షలు విలువ చేసే ట్రాక్టర్ ను రైతువాటా 10శాతం,40శాతం సబ్సీడీ,50 శాతం బ్యాంకు రుణం ఆధారంగా రైతు గ్రూపులకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన రైతులు యంత్రసేవ



పథకం ట్రాక్టర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.అనంతరం మంత్రి జయరాంను పూలమాలతో ఘనంగా సన్మానించారు.వ్యవసాయాధికారి వెంకటేశ్వరగౌడ్,బ్యాంకు మేనేజర్ ,రైతులు పాల్గొన్నారు.

రౌడిషీటర్ పై పిడియాక్ట్..

సెంట్రల్ జైలుకు తరలింపు

ఎమ్మిగనూరుక్రైం. నవంబర్ 29 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని తిలక్ నగర్ కాలనీకి చెందిన ఎరుకల జగన్నాథ నాగన్న అలియాస్ కుంటి నాగన్నపై పిడియాక్ట్ కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ మదుసుధన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కుంటి నాగన్న రౌడిషీటర్‌గా నమోదు కాబడి ఎమ్మిగనూరు, కోడుమూరు స్టేషన్‌లలో దాదాపు 13 క్రూరమైన క్రిమనల్ కేసులలో ముద్దాయిగా ఉన్నాడని అలగే 2009లో హత్యకేసులో దోషిగా నిర్ధారించబడి జీవిత ఖైధిగా ఉండి తరువాత 5సంవత్సరముల పాటు జైలు శిక్ష అనుభవించి 2020లో కడప సెం ట్రల్ జైలు నుండి విడుదలయ్యాడు. జైల్‌నుండి వచ్చినకూడా ప్రవర్తనను మార్చుకోకుండా అదే అలవాటుగా చట్టం పట్ల భయంలేకుండా, గౌరవం లేకుండా నేరలను చేస్తూ ప్రజలను భయందోళనకు గురిచేస్తూన్నందుకు కర్నూలు జిల్లా కలెక్టర్, కర్నూలు జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు రవాణదారులు, బందిపోట్లు, మాదకద్రవ్యాల నేరస్తులు, గూండాలు, వ్యభిచార నేరస్తులు మరియు భూఅక్రమణదారులు అపాయ కార్యకలాపాల నిరోధక చట్టం 1986, 1 ఆఫ్ యాక్ట్ క్రిందా నిబంధనల మేరకు కూంటినాగన్నపై పిడియాక్ట్ విధించి కడప సెంట్రల్ జైలుకు పంపడమైనదని తెలిపారు.

పుట్టింది కులం వేరు...

ఉద్యోగం సంపాదించింది మరో కులం..!

- పేరులోను మార్పు..! విచారణ జరిపిన అధికారులు
- టీచర్‌ను ఉద్యోగ సర్వీసు నుంచి తొలగించిన విద్యాశాఖ

నంద్యాల విద్య, నవంబరు 29, ప్రభాతవార్త: తప్పుడు విద్యాభ్యాసాలు, తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో, రెండు పేర్లతో చదివిచివరకు ఒక కులంలో జన్మించి మరోక కులంతో సర్టిఫికెట్ తీసుకొని ఉద్యోగం సంపాదించి 17 సంవత్సరాల పాటు టీచర్ ఉద్యోగం చేసిన శ్యాంబాబు ఉద్యోగం నుంచి తొలగిస్తు ఉన్నతాధికారులు ఉమ్మడి జిల్లా డిఇఓ నోడల్ అధికారి వి రంగారెడ్డి ఉత్తర్వులు ఆర్‌సి నం.10534/ఎ3/2022 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ సమాచార హక్కు చట్టం ద్వారా అతని పుట్టుక, అతని కులం, అతని వయస్సు తగ్గించి మరో జిల్లాలో పదవతరగతి సర్టిఫికెట్ తీసుకున్న వివరాలన్నింటిని సంపాదించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. శ్యాంబాబు భార్య రుక్మిణి తన భర్త తప్పుడు విద్యాభ్యాసాలు, తప్పుడు కులధృవీకరణతో ఉద్యోగం పొందినట్లు కొన్ని అధారాలు ఇవ్వగా మరికొన్ని అధారాలు సమచార హక్కుచట్టంతో సేకరించి రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదుచేసిన రెండు సంవత్సరాల తరువాత శ్యాంబాబును ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిపారు. ఇంకా జిల్లాలో చాలమంది తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఉద్యోగం పొందారని వారిపై కూడ విచారణ చేయాలని ఆయన కోరుతున్నారు.

అలగనూరుతో ఆరంభం..

- రాయలసీమ ప్రజలారా మేల్కోండి... బుగ్గన ఇంటి వద్ద కూర్చొందాం
- నీటి కోసం.... నిధుల కోసం ప్రతిరోజు అధికారుల తలుపులు తట్టండి

మిడుతూరు, నవంబర్29, ప్రభాతవార్త ; రాయలసీమ ప్రజలారా మేలుకోండి, పూర్తికాని ప్రాజెక్టుల కోసం ఆందోళన వద్దు, పూర్తి అయ్యి జాతికి అంకితం చేసిన అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ గురించి ఆలోచించండి, నిధుల కోసం మంత్రి ఇంటి వద్ద కూర్చుందాం, అధికారులు, ఎమ్మెల్యేల తలుపులను నిధుల కోసం ప్రతిరోజూ తట్టండి, రాయలసీమలో ఏ ప్రాజెక్టు తలుపు తట్టినా కన్నీటి గాథలే, రిజర్వాయర్ పంట భూమిగా మారింది. ఇక అలగనూరుతో ఆరంభం అంటూ రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు పిలుపునిచ్చారు. మండలంలోని అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్‌ను మంగళవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు ఆధ్వర్యంలో రైతులు సందర్శించి రిజర్వాయర్ రివిట్‌మెంట్ కట్ట కుంగిన ప్రాంతాన్ని, పనులు నిలిచిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు మాట్లాడుతూ అమరావతి కావాలా, హైకోర్టు కావాలా, ప్రత్యేక హోదా కావాలా అంటూ చర్చలు వాదోపవాదాలు జరుపుతూ అధికారులు రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరిని నిందలు వేసుకోవడమే సమయం గడిచి పోతుందే కానీ చివరకు నష్టపోతున్నది, రైతు లేవన్నారు. మీకు నిధుల అవసరమైతే మాపై పోరాడి డబ్బులు తెచ్చుకోవాలి కానీ ప్రయత్నం చేయకుంటే ఎలా అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజారెడ్డి అంటున్నాడన్నారు. శ్రీశైలంకు 2,000, 600 తుంగభద్రకు, హంద్రీనీవా నుంచి 6 టీఎంసీల నీరు వస్తున్నా, అలగనూరు ప్రాజెక్టుకు మూడు టీఎంసీల నీరు నిల్వ చేయలేక పోతున్నామన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 20 సంవత్సరాలు పూర్తి కాగా 12 సంవత్సరాలకే మరమ్మతులు చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కానీ అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ కట్ట కుంగిపోయి 2019 సంవత్సరం నుంచి ఒక చుక్క నీరు నిల్వ చేయలేకపోతున్నారు. దీంతో రిజర్వాయర్ ప్రాంతం తప్పని పరిస్థితుల్లో నీరు నిల్వ లేక పంట భూమిగా మారిన ఇప్పటికీ కట్ట మరమ్మతులకై

అవసరమైన నిధులు అంచనా చర్చలకే పరిమితమైందని విమర్శించారు. పోలవరం పూర్తి అయితే రాయలసీమకు నీరంటున్నారు. దీనికి ఏమి సంబంధం అని ఆయన ప్రశ్నించారు. ఇలా అయితే రాయలసీమ ప్రజలకు న్యాయం జరిగేదెలా అన్నారు. ఇక్కడ మన ప్రజలకు చైతన్యం కొరవబడిందని కృష్ణ, గుంటూరు జిల్లాలో ప్రజలు నాయకుల వెంటపడి తమ డిమాండ్లను పరిష్కరించుకుంటున్నారన్నారు. సాగునీటి చైతన్య కోసం వచ్చే తమను ప్రజలను అడ్డుకుంటారని ఇది చేతకాని పని అన్నారు. ఇప్పటికైనా ప్రజల్లో చైతన్యం రావాలని, ఇంటింటికీ వెళ్లి విషయం తెలియజేయాలని లేదంటే పార్టీల జెండాలు మోస్తూ వారి వెంట వెళితే మన బతుకులు తెల్లారినట్లేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా అలగనూరు బ్యాలెన్సింగ్ రిర్వాయర్ కట్ట పనులు పూర్తి అయ్యేలా అధికారులు, నాయకులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే వారిని ఎదిరించి నీలదీయండి అని ఇంటి వద్దకు వెళ్లి తలుపు తట్టండని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఇప్పుడు ప్రజలు రైతులు చైతన్యవంతులు కావాల్సిన సమయం ఆసన్నమయ్యిందని, ఇక అలగనూరుతోనే ఆరంభం కావాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, యాగంటి బసవేశ్వర, రైతు సంఘం ముఖ్య కార్యదర్శి ఎం.సి. కొండారెడ్డి, కుందూ పరిరక్షణ సమితి నాయకులు ఏరువ రామిరెడ్డి, గడివేముల మండల రైతు సంఘం నాయకులు దేశం సంజీవరెడ్డి, పసుర్ల ఈశ్వరరెడ్డి, అంబటి శివారెడ్డి, ఎస్.భూపాల్‌రెడ్డి,, బొజ్జ దశరథ రామిరెడ్డి, గడివేముల ఎంపీటీసీ వంగాల మహేశ్వరరెడ్డి, నంద్యాల రైతు సంఘం నాయకులు మాజీ సర్పంచ్ జూపల్లి గోపాల్‌రెడ్డి, కొమ్మా శ్రీహరి, రాఘవేంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బాధ్యతలు.. స్వీకరించనున్న బి వై రామయ్య

కర్నూలు మున్సిపల్, నవంబరు 29, ప్రభాతవార్త: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన నగర మేయర్ బి వై రామయ్య బుధవారం బాధ్యతలు చేపట్టనున్నట్లు నగరంలోని బిర్లా కాంపౌండ్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరిస్తారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు హాజరు కానున్నారు. బి వై రామయ్య 2017 నవంబరు నుంచి ఈ ఏడాది మే వరకు కర్నూఉ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. తాజాగా ఈనెల 23న తిరిగి మళ్లి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2012లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడ ఆ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు నాలుగు సంవత్సరాల పాటు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. గత ఎన్నికల్లో అధ్యక్షుడిగా పార్టీ అభ్యర్థుల గెలుపునకు వ్యూహాత్మకంగా ప్రణాళికలతో అప్పటి అధికార పక్షానికి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ అనుభవాలు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అభివృద్ధి బాటలో.. ప్యాపిలి మండలం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యంత వెనకబడిన మండలంగా ప్యాపిలి మండలాన్ని గుర్తించారు. డోన్ నియోజకవర్గంలో అతి పెద్ద మండలంగా గుర్తింపు ఉన్న ప్యాపిలి మండలం అభివృద్ధిలో కూడ వెనకబడి ఉంది. మండలంలోని 26 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. మండలంలో ప్రధానంగా ప్రజలు వ్యవసాయసాగును వృత్తిగా చేసుకుని జీవిస్తున్నారు. వర్షాధారంపైనే పంటలను పండిస్తున్నారు. సకాలంలో వర్షాలు రాక పంటలు పండక పెట్టుబడులు కూడ రాని దుర్భరమైన పరిస్థితులు నెలకోన్నాయి. అయితే డోన్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్యాపిలి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. 2009 ఎన్నికలలో వైకాపా నుండి ఎమ్మెల్యేగా బుగ్గన విజయం సాధించినప్పటికి ప్రతిపక్ష నాయకునిగా మిగిలారు. 2014 ఎన్నికలలో రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం వైకాపా ప్రభుత్వం రావడంతో బుగ్గనను మంత్రి పదవి వరించింది. రా ష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించి అభివృద్ధి పనులకు అధిక నిదులను కేటాయించి చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. అదే విధంగా నిధుల కేటాయింపులతో సరిపెట్టకుండ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేస్తూ అభివృద్ధికి కారకునిగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలోని ప్యాపిలి మండలానికి అధిక నిదులను కేటాయించి గ్రామాలకు తాగునీటి సౌకర్యంతో పాటు రహదారులను నిర్మించి అభివృద్ధికి చిరునామాగా బుగ్గన నిలుస్తున్నారు. కోండపై పల్లెల ప్రజలు తాగునీటికి కోసం అల్లాడుతున్న పరిస్థితులను కళ్ళారా చూసిన బుగ్గన చలించిన కోండ గ్రామాలకు తాగునీటిని అందించి అపర భగీరధునిగా నిలిచారు.

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు: ప్యాపిలి నుండి పత్తికోండ వరకు 18కోట్ల30లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం, రెండు కోట్ల 70లక్షల నిధులతో రాచెర్ల నుండి కంబగిరి స్వామి ఆలయం మీదుగా బూరుగుల గ్రామం వరకు రోడ్డు, మునిమడుగు నుండి అలేబాద్ తాండ వరకు బిటి రోడ్డుకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నారు. ప్యాపిలి నుండి శభాష్‌పురం వరకు పెద్దపూజర్ల, చిన్నపూజర్ల మీదుగా రూ6.23కోట్ల నిధులతో బిటిరోడ్డును నిర్మిస్తున్నారు. నల్లమే కలపల్లె నుండి బోయవాండ్లపల్లె వరకు రూ4.64కోట్ల నిధులతో నిర్మిస్తున్నారు. కోటి 79లక్షల రూపాయల నిధులతో ఓబులదేవరపల్లెకు రోడ్డును వేస్తున్నారు. పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆద్వర్యంలో వాటర్‌గ్రిడ్‌లను నిర్మిస్తున్నారు. 297 కోట్ల రూపాయల నిధులతో డోన్ నియోజకవర్గంలో వాటర్‌గ్రిడ్ పనులకు బుగ్గన శ్రీకారం చుట్టారు. సిపిడబ్ల్యూఎస్ పథకం కింద ప్యాపిలి పట్టణంతో పాటు 13 గ్రామాలకు నాలుగు కోట్ల రూపాయల నిధులతో పనులను చేపట్టారు. కర్నూలు జిల్లాలో 224 కోట్ల రూపాయల నిధులతో 64 వాటర్ ట్యాంకుల నిర్మాణాలకు బుగ్గన శ్రీకారం చుట్టాలరు. దేవదాయశాఖ ఆద్వర్యంలో మండలంలోని కంబగిరిస్వామి ఆలయాభివృద్ధికి రెండు కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. మైనార్టీ సంక్షేమశాఖ ఆద్వర్యంలో జలదుర్గం గ్రామంలో షాదీఖానాకు 50లక్షలు, ప్యాపిలిలో షాధీఖానా పనుల కోసం 20లక్షల రూపాయల నిధులను కేటాయించి పనులను ప్రారంభించారు. కోమ్మెమర్రి వద్ద పాలిటెక్నిక్ కళాశాలను తోమి ్మది కోట్ల 50లక్షల రూపాయల నిదులతో ఏర్పాటు చేశారు. అదే విధంగా గ్రామంలో గోర్రెల పెంపకం శిక్షణ కేంద్రాన్ని ఐదు కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేసి పశువుల పెంపకందారులకు జీవనోపాధి అవకాశాలను మంత్రి కల్పించారు. నియోజకవర్గంలోని ప్యాపిలి, డోన్, బేతంచెర్ల బస్టాండుల అభివృది ్ధ కోసం కోటి17లక్షల రూపాయలను బుగ్గన కేటాయించారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా బుగ్గన నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపు ఐదువందల కోట్ల రూపాయల నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తున్నారు. ప్యాపిలి మండలానికే వందల కోట్ల రూపాయలను కేటాయించి ప్యాపిలిని అభివృద్ధి పథంలో బుగ్గన నడిపిస్తున్నారని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికి ప్రజలకుఇచ్చిన హమీలను నేరవేర్చడంతో పాటు అభివృద్ధి చేస్తూ బుగ్గన రాజకీయాలలో ఆదర్శంగా నిలుస్తున్నారని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి బుగ్గన మార్గదర్శకునిగా నిలిచారనడంతో సందేహాలకు తావు లేదని చెప్పవచ్చు.

వైఎస్సార్ భీమా పేదలకు వరం

ఆస్పరి,నవంబరు 29,ప్రభాతవార్త : కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోతే వైఎస్సార్ భీమా పేదలకు ఓ వరంలాంటిదని సుంకర ఉమాదేవి భర్త వైసిపి మాజీ మండల కన్వినర్ సుంకర రామాంజనేయులు, కోకన్వినర్ పురుషోత్తమ్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని చొక్కనహళ్లి గ్రామంలో మృతిచెందిన రాజు కుటుంబానికి మంగళవారం రూ.10వేలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొక్కనహళ్లి గ్రామానికి చెందిన బోయ రాజు కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్రానికి వలస వెళ్లారు. ఈ నెల 24న రోడ్డు ప్రమాదంలో రాజు మృతిచెందడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ భీమా కింద రూ.5లక్షలు మంజూరు చేసిందన్నారు. తక్షణమే సహాయం కింద మృతుడు రాజు భార్య బోయ మహాలక్ష్మికి రూ.10వేలు అందచేసినట్లు తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ భీమా పెట్టడం పేదప్రజలకు ఓ వరంలాంటిదన్నారు. అలాగే ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి పేదలకు నిత్యం అందుబాటులో ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యాన్ని పెంచాలి

ఆస్పరి,నవంబరు 29,ప్రభాతవార్త : వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యాన్ని పెంచి ఆస్పరి ప్రాంతానికి సాగునీరు అందిస్తే ఆస్పరి మండల అభివృద్ధి జరుగుతుందని రాయలసీమ కోఆర్డినేషన్ జిల్లా నాయకులు ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక రామతీర్థం క్షేత్ర ఆవరణలో రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల నుంచి 3టిఎంసిలకు కుదించడం మంచిది కాదన్నారు. వేదావతి ప్రాజెక్టు ప్రస్తుతం డిజైన్ చేసిన విధానానికి అదనంగా ఆస్పరి ప్రాంతంలో మరో రిజర్వాయర్ నిర్మించి మరో 2టిఎంసిల నీటిని అందించాలన్నారు. వరదల సమయంలో వేదావతి ద్వారా వేలాది నీరు వృధాగా పోతుందని ఆ నీటిని ఉపయోగించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఆస్పరి మండలానికి నీరందించాలని డిసెంబరు 13న ఆలూరు నుండి ఆస్పరి మీదుగా ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు బైక్‌యాత్ర జరుగుతుందన్నారు. ఈ బైక్‌యాత్రని మండల ప్రజలు ,రైతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, మల్లికార్జున, వీరేష్, సందీప్, మహేంద్ర, మహానంది, బాలముని, అక్బర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుడ్‌షెప్పర్డు విద్యార్థి వశికర్ కోలుకుంటున్నాడు

నంద్యాల విద్య, నవంబరు 29, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంలో గుడ్‌షెప్పర్డ్ పాఠశాల ఐదవ తరగతి చదువుతున్న వశికర్ అనే విద్యార్థి పై అంతస్తు నుంచి కిందపడడంతో తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. అయితే అతన్ని ఆ పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు వెంటనే ప్రైవేట్ అసుపత్రికి తరలించి ప్రతే ్యకమైన చికిత్స ఇచ్చిప్రాణాల నుంచి కాపాడారు. వశికర్ మంగళవారం సాయంత్రం అతను ప్రమాదస్థాయి నుంచి బయటపడినట్లు వైద్యులు ప్రకటించారు. డాక్టర్ నయనబాబా బృందం అధ్వర్యంలో వశికర్‌కు అదునిక వైద్యంతో అని ్న హంగులతో మంచి ట్రిట్‌మెంటు ఇవ్వడంతో రికవరీ అయినట్లు తెలిసింది. ఆ పిల్లవాని కోసం ఆ పాఠశాలలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది అందరి దేవుళ్లకు వశికర్ కోలుకోవాలని ప్రార్థనలు, పూజలు చేశారు. చివరికి చిన్నపిల్లల ప్రార్థనలు అంగీకరించిన అదేవుళ్ళ అతన్ని ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుకుంటున్నారు.

మైనార్టీ వక్ఫ్‌బోర్డు మెంబర్‌కు సన్మానం

పత్తికొండ,నవంబర్29,ప్రభాతవార్త: పత్తికొండ ఏపీఎన్‌జీవో ఆధ్వర్యంలో మైనార్టీ వక్ఫ్‌బోర్డు మెంబర్ టి.ఎం.డి.హుస్సేన్‌ను ఏపీఎన్‌జీవో నాయకులు వెంకటరమణ, సాయిబాబా, ట్రెజరీ అధికారులు ఘనంగా సన్మానించారు. మాజీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మాజీ రెవెన్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.ఎం.డి.హుస్సేన్ మైనార్టీ వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా ఎన్నికకావడంతో ఆయనను సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా ఎంపిక చేశారు. హుస్సేన్‌ను ఎంపికకావడం పట్ల ఎన్‌జీవో నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

క్రికెట్ టీంకి ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థినీలు

పత్తికొండ,నవంబరు 29,ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థినీలు ఎస్‌జిఎఫ్‌ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17జట్టుకు ఈ నెల 23న కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో పాఠశాల విద్యార్థినీలు ఎంపికయ్యారు. పాఠశాల నందు చదువుతున్న సింగారి లిఖీత, ప్రణీతరెడ్డి ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు విజయవాడలో డిసెంబరు 23 నుండి 28వ తేదీ వరకు జరుగు పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం కుమారి అథిరా కృష్ణ తెలిపారు. హెచ్‌ఎంతో పాటు ఏజిఎం సురేష్, ఆర్‌ఐ రంగారెడ్డి, డీన్ సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు ధనుంజయ, నెట్టేకల్‌లు విద్యార్థులను అభినందించారు.

సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటి, నవంబరు 29, ప్రభాతవార్తః కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్వర ్యలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈసందర ్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంటు జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్ళల్లో విద్యార్థులు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని గతంలో సన్నబియ్యంతో నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని ప్రభుత్వం హామి ఇచ్చి అమలుచేయకపోవడం సిగ్గుచేటన్నారు. సంక్షేమ హాస్టళ్ళల్లో మెను బోర్డు లేకపోవడం అదేవిధంగా విద్యార్థులకు పప్పు, చారు అన్నం పెట్టడం చాల విడ్డూరమన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్ళ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని నూతన భవనాలు ఏర్పాటు నిర్మించాలని, కొని ్న సంక్షేమ హాస్టళ్ళల్లో విద్యార్థులందరికి ఒకే మరుగుదొడ్డ ఉండడం చాల దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నగర అధ్యక్షులు రాజ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సరేంద్రారెడ్డి, తదివతరులు పాల్గొనా ్నరు.

ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- 8మందిపై పిడియాక్టు కేసు నమోదు

- రాష్ట్రంలోనే మొదటిసారిగా ఒకేసారి 8మందిపై పిడి యాక్టులు నమోదు

- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపిఎస్

కర్నూలు క్రైం,నవంబరు 29,ప్రభాతవార్త : ప్రజాశాంతికి భంగం కలిగించి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే 8మందిపై పిడియాక్టు కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీయిజం, గుండా, రాబరీ, డెకాయిటీ(దోపిడీ), ల్యాండ్ గ్రాబర్‌గా, బూట్‌లెగ్గర్‌గా, దాడులు, హత్యలు, అత్యాయత్నాలు, బెదిరింపు చర్యలు, దౌర్జన్యాలు, అక్రమ మద్యం, నాటుసారా, అక్రమ రవాణాచేస్తూ అలవాటు పద్ద నేరస్థులుగా మారి క్రిమినల్ నేరాలు చేస్తున్న మొత్తం 8మంది బోయ నాగరాజు, బోయ కోతుల రామనాయుడు, వడ్డే రామాంజనేయులు అలియాస్ అంజి, ఎరుకలి పోలేంటి సత్యం, గుర్రాల క్రాంతికుమార్, బీసన్న రామాంజనేయులు, ఎరుకల జగన్నాథ నాగన్న అలియాస్ కుంటి నాగన్నతో పాటు మరొకరిపై పిడి యాక్టు కేసులు నమోదు చేసి కడప సెంట్రల్ జైలుకి తరలించడం జరిగిందని తెలిపారు. వీరిపై పలుమార్లు క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినా కూడా వీరి ప్రవర్తనలో మార్పు రాలేదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కి ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ 8మందిపై పిడియాక్టుకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ 8మందిని మంగళవారం కర్నూలు పోలీసులు అదుపులోకి తీసుకుని కడప సెంట్రల్ జైలుకు తలరించినట్లు ఎస్పీ తెలిపారు.

చిన్నారికి తృటిలో తప్పిన ప్రమాదం

నంద్యాల, నవంబరు 29, ప్రభాతవార్తః నంద్యాల పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సుబొల్లవరం గ్రామానికి వెళ్లి బస్సు పిల్లలను ఎక్కించకొని వచ్చే సందర్భంగా వెనుకబాగాన ఉన్న టైరు తగిలి అచిన్నారి చేయిభాగమంతా తోలులేసి పోయింది. దీంతో అక్కడున్న స్థానికులు స్కూల్ కరస్పాండెంట్ మోపూరి రవీంద్రనాద్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అతను ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించి చికిత్సను అందిసు ్తన్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది. ఒక పిల్లవాన్ని బస్సు ఎక్కించడానికి వెళ్లినప్పుడు మరో చిన్నపిల్ల చేయి వదలి వెళ్లిపోవడం ఈప్రమాదానికి కారణమయింది. అదే టైరు కిందపడి ఉంటే అచిన్నారి ప్రాణం గాలిలో కలిసిపోయేది. కరస్పాండెంట్ తన సొంత ఖర్చులతో ఆ చినా ్నరికి వైద్యం అందిస్తానని తల్లిదండ్రులకు భరోసా ఇచా ్చరు. దీంతో తల్లిదండ్రులు ప్రాణపాయం నుంచి బయటపడ్డ చిన్నారిని బాగుంటే చాలని భగవంతుని కోరుకుంటున్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి

పత్తికొండ,నవంబర్29,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలోని చక్రాల రోడ్డులో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థిని టీచర్ కొట్టడంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి గురుకుల పాఠశాలను సందర్శించారు.

ఉద్యమాలతోనే హక్కులను సాధిస్తాం

ప్యాపిలి నవంబరు29 ప్రభాతవార్త : యుటిఎఫ్ ఉద్యమాలతోనే హక్కులను సాధిస్తుందని యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు లక్ష్మినాయక్ అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పాలకుల కాళ్ళు పట్టుకుని పనులు చేయించుకోవాలని విద్యాశాఖ మంత్రి బోత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు దారుణమని ఖండించారు. మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యమాలు, పోరాటాల ద్వారానే హకు ్కలను సాధించుకునే చరిత్ర యుటిఎఫ్‌కు ఉందన్నారు. ఇప్పటికే పిఆర్‌సిలో మోసం, సిపిఎస్ విధానం రద్దు చేస్తామని, సకాలంలో డిఏలు చెల్లిస్తామనే హమీలను నేరవేర్చకుండ ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని ద్వజమెత్తారు. పిఎఫ్, ఇఎల్‌సి, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు సైతం చెల్లించకుండ ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మంత్రిని అడ్డుకుంటామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హమీలను నేరవేర్చాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు నెల్లూరప్ప, రమేష్‌నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

29పిఎల్1: సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెసర్స్ డే ఉత్సవం

నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫ్రెసర్స్‌డే ఉత్సవం సంధర్భంగా నూతన విధ్యార్థులకు ఘన స్వాగతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ డా.సునీత, సంచాలకులు డా.అన్వర్‌హుశ్శేన్ మాట్లాడుతు ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇస్తున్నదని, ప్రభుత్వ కళాశాలలో చేరాలన్నారు. దేశ భవిషత్తు విద్యార్థులపై ఆధారపడి వుందని, కావున మంచి చదివి ఉన్నతస్థాయిలో నిలిచి దేశానికి సేవలు అంధించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక, ఆటపాటలతో సంభరాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఖాజాహుశ్శేన్, అమర్నాథ్‌రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు

దేవనకొండ,నవంబరు 29,ప్రభాతవార్త : దేవనకొండలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. స్వామి వారి ముఖ మండపం యొక్క సన్‌సైడ్ డిజైనింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ పున:నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు గ్రామపెద్దలు నిర్వాహకులు ప్రత్యేక చొరవ చూపుతూ పనులు వేగవంతంగా చేయిస్తున్నారు.

గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచారం

గడివేముల, నవంబర్29, ప్రభాతవార్త ; మండలంలోని చిందుకూరు, గ్రధివేముల గ్రామాల్లో సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల హిందూ ధర్మప్రచారం మంగళవారం నిర్వహించారు. ప్రబోధ సేవాసమితి చింతలపల్లి కమిటీ అధ్యక్షుడు రామ చంద్రుడు మాట్లాడుతూ ఆదిలో భారతదేశం ఆత్మజ్ఞానులు సంపూర్ణంగా ఉండేవారని, ఆత్మజ్ఞానం కలవారిని హిందువులని, ప్రపంచజ్ఞానం కలవారిని ఇంగితజ్ఞానం గలవారని చెప్పేవారని, అందుకే ఇతర దేశాలు మన దేశాన్ని హిందుత్వము బోధించు దేశంగా హిందూ దేశంగా పిలిచినారని, భారతదేశం నుంచి ఇతర దేశమునకు ఆత్మజ్ఞానం అభినందన ప్రపంచమంతా హిందువులే ఉండేవారని, హిందూ అనే పదం మతానికి సంబంధించినది కాదు అని, జ్ఞానానికి సంబంధించినదని చెప్పారు. పూర్వం ప్రపంచం అంతా జ్ఞానులే ఉండేవారని, త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని తెలుసుకోవాలన్నారు. గ్రంథాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకుని భారతదేశానికి పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు.

ఏపియుడబ్ల్యుజె నూతన కమిటీ ఎన్నిక

మంత్రాలయం,నవంబర్ 29,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం ఏపియుడబ్ల్యుజె నూతన మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌భాష, అడ్‌హాక్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రాములు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ మండల గౌరవ అధ్యక్షులుగా రానోజీరావు, అధ్యక్షులుగా భీమరాయ, ఉపాధ్యక్షులుగా నాగరాజు, ఈరన్న, కాంతం నరసింహ, ప్రదాన కార్యదర్శిగా శ్రీధర్, సహాయ కార్యదర్శు లుగా మెహబూబ్, శివరాం, వెంకటరాజు, కోశాధికారిగా మహమ్మద్ రఫి, ఆర్గనైజిం రామస్వామి, కార్యవర్గ సభ్యులుగా పరశురాం, జయరాజు, హుసేని, సాగర్, సాబువళి, శేఖర్, రఘు, గోవిందు, సూర్యనారాయణ, నరసింహ, రామకృష్ణ, ధనుంజయ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను దుశ్శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. మండలంలోని పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీఓ 53ను వెంటనే రద్దు చేయాలి

- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది

ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓనంబర్ 53ను వెంటనే రద్దు చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది, ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలుక అధ్యక్షులు కత్తి రామాంజినేయులు, మాలమహానాడు నాయకులు హత్తి బెళగల్ లక్ష్మినారాయణ, పెద్దహ్యాట వీరభద్ర, హెబ్బటం వన్నూరప్పలు అన్నారు. మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు ఆద్వర్యంలో జీఓ 53ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2-11-2022న మాదారి-మాదాసి కురువలకు ఎస్‌సి కుల దృవీకరణ పత్రం నివాస సర్టిఫికేట్, సంబంధిత తహశీల్దార్‌కు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. అయితే కర్నూలు జిల్లాలో, ఆదోని డివిజన్‌లో మాదాసి-మాదారి కురువలు ఎక్కడా లేరన్నారు. అయితే బిసి కులానికి చెందిన కురువలు ఉన్నారన్నారు. మాదారి-మాదాసి కురువలు మేమే అని ఎస్‌సి కుల దృవీకరణ పత్రం, నివాస పత్రం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. కావున ఈ విషయంపై సిబిఐ, సిఐడి విచారణ చేసి తప్పుడు కుల దృవీకరణ పత్రాలు తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దళితులకు న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి మల్లి, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణ వ్యయం రూ.1లక్ష80వేల నుండి రూ.5లక్షలకు పెంచాలి

దేవనకొండ,నవంబరు 29,ప్రభాతవార్త : జగనన్న కాలనీల్లో నిర్మించే ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.1లక్ష80వేల నుండి రూ.5లక్షలకు పెంచి ఇవ్వాలని, టిడ్కో గృహ లబ్దిదారులకు తక్షణమే ఇళ్లను స్వాధీన పరచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నర్సారావులు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం నెట్టేకల్ ఆద్వర్యంలో జగనన్న కాలనీలను సందర్శించి కాలనీలో జరుగుతున్న పనులు, సమస్యలను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి జగనన్న కాలనీల పేరుతో ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1లక్ష80వేలు ఇవ్వాలని నిర్ణయించిందని అది ఇంటి నిర్మాణానికి ఏ మాత్రం సరిపోదని ఒక కుటుంబం నివాసముండేందుకు నివాసయోగ్యం కానివిధంగా కేవలం సెంటు స్థలం కేటాయించారని పట్టణ ప్ర

నిర్ణయించిన దర కంటే అదనముగా 80శాతం వసూలు - అసిస్టెంట్ సూపడెంట్

కోవెలకుంట్ల,నవంబరు 29,ప్రభాతవార్త : అక్రమ మద్యము సరఫరా చేస్తు పట్టుబడిన వాహనాలు వేలం వేయగా నిర్ణయించిన దర కంటే అదనముగా 80శాతము వసూలు చేశామని ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపడెంట్ శ్రీదరరావు చెప్పారు.మంగలవారము కోవెలకుంట్ల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ శ్రీనివాసులు అధ్వర్యంలో అక్రమ మద్య సరఫరా చేస్తు పట్టుబడిన 14వాహనాలను ఎఈయస్సి సమక్షంలో వేలం నిర్వహించారు. ఈసందర్భముగా అసిస్టెంట్ సూపడెంట్ శ్రీదరరావు మాట్లాడుతూ మోటారు వెకీల్ ఇంస్పెక్టరు నిర్ణయించిన ధర 14వాహాలకు రూ 128000మాత్రమే అన్నారు.అయితే వేలంలో చాలా మంది పాటదారులు పాల్గొనగా అది నిర్ణయించిన దరకంటే 80శాతము అంటే రూ 2,30280 పలికిందని చెప్పారు. ఈకార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు యస్ఐ రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గోరు ముద్దలో నాణ్యత లోపించరాదు

కోడుమూరు, నవంబర్ 29, రూరల్ (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న గోరు ముద్దలో నాణ్యత లోపించరాదని డిఆర్‌డిఎ వైకెపి ఎం.వెంకట సుబ్బయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వర్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రోజు మెను ప్రకారం అందిస్తున్న ఆహారంను తప్పని సరిగా అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎం శ్రీధర్‌రెడ్డి, ఎంఇవో అనంతయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్పవతి,సిసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ అవగాహన సదస్సు

అవుకు,నవంబర్29,ప్రభాతవార్త: అవుకు మండలంలోని మారేమాడుగుల గ్రామంలో మంగళవారం వైఎస్సార్ సంచార పశుఆరోగ్య సేవ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ భారతిదేవి మాట్లాడుతే గ్రామం నందు నట్టలనివారణ మరియు సంతానోత్పత్తి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.అదే విధంగా పునరుత్పత్తి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తస్లీమాన శిరూన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల కోరికలు నేరవేర్చే వెంకటేశ్వరునికి స్వర్ణపుష్పాలతో అభిషేకం

నంద్యాల హాస్పటల్, నవంబరు 29, ప్రభాతవార్తః భక్తుల కోరికలు నేరవేర్చే శ్రీవెంకటేశ్వరస్వామి అష్టదల పాద పద్మారాధన సేవా కార్యక్రమాన్ని నిర్వాహకులు రామాలయంలోని వెంకటేశ్వరస్వామికి అర్చనలు ఘనంగా నిర్వహించారు. భగవత్‌సేవా సమాజ్ అధ్వర్యంలో కమిటీ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకదార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవశెట్టి శ్రీనివాస్ ఈకార్యక్రమాలను చేపట్టారు. భక్తుల కోరికలు నేరవేర్చే కొంగుబంగారంగా వెలిసిన వెంకటేశ్వరస్వామికి 108 స్వర్ణపుష్పాలతో అష్టోత్తర కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. హారతి తదుపరి అధినాయకులు విఘ్నేశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అష్టదల పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి దివ్యదర్శనాన్ని పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

రైతులకు సబ్సీడికింద పశుగ్రాసవిత్తనాలు - పశువైద్యాధికారి సుమన్

పగిడ్యాల, నవంబరు 29, ప్రభాతవార్త : రైతులకు సబ్సీడికింద పశుగ్రాసవిత్తనాలు అందజేయడం జరుగుతుందనీ పడమర ప్రాతకోట పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ సుమన్ అన్నారు. మంగళవారం రైతులను గురించి అయన మాట్లాడుతూ 75శాతం సబ్సీడీకింద జొన్న ఐదు కేజీల ప్యాకెట్టు రూ. 115లు, మొక్కజొన్న ఐదు కేజీల ప్యాకెట్టు 85లుకు అందజేయడం జరుగుతుందనీ, అదేవిధంగా సంపూర్ణ సమీకృత దాన కేజీ రూ. 6.50లు అందజేయడంజరుగుతుందన్నారు.కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా అవులకు, ఎద్దులకు లంపిస్కిన్ వ్యాధిసోకుతుందనీ కావున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తం పీల్చుదోమల వ్ల లంపిస్కిన్ వ్యాధి సోకుతుందనీ, కావున ఈవ్యాధి ఒక పశువునుండి మరొక పశువుకు సోకకుండా దూరంగా వుంచాలన్నారు.తెల్లజాతి పశువులకు వస్తుందనీ, పాడిగేదెలకు రాదనీ పశువైద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త: అవాజ్ కమిటీ అవిర్భవించి 20 ఏళ్ళు పూర్తి అవవుతున్న సంధర్భంగా పట్టణంలోని స్తానిక జైకిసాన్ పార్కులో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్.రాయుడు, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఎంతో మంది ఈ ప్రాంతంలో కాన్పుల సమయంలో రక్తం కోసం ఇబ్బందులు పడుతుంటారని ఆలాంటి వారికి తమ వంతుగా రక్తదానం మరియు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లుగా అవాజ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబుబకర్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రి సహకారంతోనే అభివృద్ధి చేస్తున్నాం

- భవిష్యత్‌లో కూడా అభివృద్ధి కొనసాగాలంటే అధిక పన్నుల భారం తప్పదు - నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి

మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి

బేతంచెర్ల,నవంబర్29,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బేతంచెర్లను మోడల్ సిటీగా మారుస్తానని హామీ ఇవ్వడం ఆర్థిక మంత్రి అందుకు సహకరించడంతోనే సంవత్సర కాలంలో నగర పంచాయతీలో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని భవిష్యత్‌లో ఇలానే అభివృద్ధి పనులు కొనసాగాలంటే కొంతమేరకైనా పన్నుల భారం తప్పదన్న విషయాన్ని ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి అన్నారు.కమిషనర్ రమేష్‌బాబు అధ్యక్షతన మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు కౌన్సిలర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు నీటి పన్ను ప్రజలకు అధిక భారంగా ఉందని దీని పై పునరాలోచించాలని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.అలాగే పలు వీధుల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో నగర పంచాయతీ పరిధిలోని దీర్ఘకాలికంగా తిష్టవేసిన పలు సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు.అలాగే పలు కాలనీల్లో మురుగు కాలువల ఏర్పాటు,రోడ్లను వేయడం జరిగిందన్నారు.దాదాపు రూ.13కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.కందకం వద్ద చాకలిపేట, బేగర్‌పేట,వడ్డేపేటలలో అర్ధాంతరంగా రోడ్డు పనులు ఆగిపోయాయని టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలు వాస్తవంలేదన్నారు.టెండర్ల కోసం ముందుగా లెవల్ చేయాల్సి ఉంటే నగర పంచాయతీనే ఖర్చు భరించి లెవల్ చేయడం జరిగిందని సంబంధిత పనులు చేపట్టేందుకు రూ.3.70కోట్లు మంజూరయ్యాయని టెండర్లు పిలిచి త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.పార్టీలకు అతీతంగా కాలనీలలో అభివృద్ధి పనుల చేపట్టడం జరుగుతుందన్నారు.కౌన్సిలర్లు బాధ్యతగా తమ వార్డులలో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలని ఆయన తెలిపారు.అలాగే దుర్గాపేటలో చాలా కాలంగా నెలకొన్న మురుగు నీటి కాలువ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.ప్రతిఒక్కరు బాధ్యతగా పనిచేస్తే నగర పంచాయతీని మరింత సుందరంగా తీర్చిదిద్దుకోవచ్చున్నారు.త్వరలోనే ఆర్థిక మంత్రి చేతుల మీదుగా రావు బహదూర్ బిపి శేషారెడ్డి పార్కును ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నమన్నారు.అలాగే బీసీ భవన్‌కు భూమిపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధిని కల్పించేందుకు పలు పాఠశాలలు,కళాశాలలను ఆర్థిక మంత్రి మంజూరు చేయించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆర్థిక మంత్రి ఉండడం వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఆయన తెచ్చే ప్రత్యేక నిధులు లేకపోతే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పాలన ఖర్చులకే సరిపోదని ఆయన అన్నారు.కాబట్టి కొంత భారతమైనా నీటి పన్నులు,ఇంటి పన్నులు సకాలంలో ప్రజలు చెల్లించేలా అవగాహన కల్పించడం ప్రతి కౌన్సిలర్ బాధ్యత అని ఆయన హితవు పలికారు.అత్యంత మెరుగైన నీటి సరఫరా కోసం గోరుకల్లు రిజర్వాయర్ నుండి రూ.3.98కోట్లతో చేపడుతున్న వాటర్ గ్రిడ్ పథకం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని దీంతో ప్రజలకు నీటి కొరతనేదే ఉండదన్నారు.ప్రతి విషయంలో సేవలు అందిస్తున్నప్పుడు అందుకు సంబంధించిన ఆర్థిక వనరులను సమకూర్చేలా కౌన్సిలర్లు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు,నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధి,హక్కుల రక్షణ విస్తృతస్థాయి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్,నవంబర్29,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా రేణిగుంటలోని వై కన్వెన్షన్ నందు మంగళవారం రాయలసీమ అభివృద్ధి,హక్కుల రక్షణ కోసం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి నెల్లూరు,ఒంగోలు పార్లమెంట్‌ల కన్వీనర్,బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మరియు రాయలసీమ జిల్లాల టీడీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాల అభివృద్ధి జరిగిందన్నారు.ఈ మేరకు ఓర్వకల్లు నందు ఎయిర్‌పోర్టు,ఇండస్ట్రీయల్ హబ్ అదే విధంగా కొలిమిగుండ్ల మండలం నందు రామ్‌కో సిమెంట్ పరిశ్రమను,అనేకమైన కొత్త ప్రాజెక్టులను రాయలసీమ ప్రాంతానికి తెచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడికి దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అలాగే శ్రీశైలం,గోరుకల్లు,అవుకు రిజర్వాయర్ ద్వారా కడప,పులివెందులకు నీళ్లు ఇచ్చిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు.రాయలసీమలో అభివృద్ధి కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందని కాని వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు.అలాగే రాయలసీమలో వైసీపీ నాయకులు అభివృద్ధిని పక్కనపెట్టి కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మన రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని మన రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా,యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా మళ్లీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.2024 ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల టీడీపీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల మీడియాపై అంక్షలు విధించిన మున్సిపల్ కమిషనరు

- అక్రిడేషన్ ఉంటేనే కౌన్సిల్‌లోకి అనుమతి

నంద్యాల, నవంబరు 29, ప్రభాతవార్తః నంద్యాల్లో మంగళవారం మున్సిపల్ కౌన్సిల్‌లో జరిగిన కొన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. కౌన్సిల్‌లో వరుసగా జరుగుతున్న రబస, మున్సిపాలిటిలో అవినీతిని మీడియా బట్టబయలు చేస్తున్నారని అక్కసుతో ఈనిర్ణయం తీసుకున్నారని అరోపణలు వినిపిస్తున్నాయి. కమిషనరుగా ఐదు నెలల క్రితం బాధ్యతలు చేపట్టారు. గతంలో మున్సిపల్ కార్యాలయంలో అవినీతి జరిగిందని సోషల్ మీడియాలో హల్‌చల్‌కావడంతో ఒక మేనేజరును, ఒక సి-4 క్లర్కును, ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. వారికి ఇంత వరకు పోస్టింగ్ ఇవ్వకపోవడం విశేషం. అయితే పట్టణ ప్రణాళిక విభాగంలో రూ.10 లక్షల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయిందని వచ్చిన అరోపణలపై ఎలాంటి చర్యలు లేవు. మున్సిపల్ చేపట్టే ప్రతికార్య క్రమంలోను అవినీతి జరుగుతుందన్న అరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు, అధికారులకు వారధిగా ఉండే మీడియాకు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నంద్యాల మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో అంక్షలు ప్రకటించడం శోచనీయం. ఉద్యోగులు లక్షల జీతాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతుంటే వారిపై వార్తలు రాయడం నేరమా అని సోషల్‌మీడియా నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. సమావేశంలో 12వ వార్డు కౌన్సిలర్ తనవార్డులో జరుగుతున్న అవినీతికి మున్సిపల్ అధికారులే కారణమంటూ ప్రశ్నించారు. ఐదు అంతస్థుల భవన నిర్మాణాన్ని ఎలాంటి అనుమతులు, ప్లాన్ లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు కళ్లు మూసుకున్నారా అంటూ ప్రశ్నించారు. పట్టణంలో జరుగుతున్న అక్రమణలకు అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తుల షాపులను తొలగించడం లేదని అరోపణలు వినిపిస్తున్నాయి. మీడియాపై అంక్షలు తొలగించాలని కోరుతున్నారు.

'హిందూ శ్మాశన వాటికపై నిర్లక్ష్యం ఎందుకు ..?

- శ్మాశన వాటిక బాగు చేయకపోతే ఉద్యమిస్తాం - బిజెపి

కొలిమిగుండ్ల, నవంబరు 29, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో హిందూ శ్మశాన వాటిక దయనీయ స్థితిలో వుండటం పాలకులకు సిగ్గు చేటైన విషయమని, అసలు సమాజంలో అత్యంత జనాభా కలిగిన హిందూ శ్మశాన వాటికపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని బిజెపి నాయకులు ప్రశ్నించారు. సోమవారం బిజెపి మండల కమిటీ అధ్యక్షులు కోనేటి వేణుయాదవ్, అధ్వర్యంలో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు బుడ్డా శ్రీకాంతరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు సీతారామయ్య, రామసుబ్బయ్య, శరత్ చంద్రకుమార్, యాదగిరి, పాపయ్య తదితరులు కొలిమిగుండ్ల శ్మశాన వాటికను పరిశీలించారు. మృతదేహం శ్మశాన వాటికకు తరలించాలంటే మురికి నీటిలో, ముళ్ల కంపల్లో వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి చూసి వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను పూడ్చడానికి సైతం సరైన వసతి లేకపోవడం దురదృష్టకరమని బిజెపి నాయకులు వాపోయారు. సమస్యను పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తహశీల్దార్ ఆల్‌ప్రైడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంప్లెక్సుపై పేరు తుడుపడముపై చర్చ -ఇంతకి ఏమి జరిగింది?

నాడు దాత పేరుతో ఉన్న కాంప్లెక్సు

పేరు తొలగించడముతో బోసి బోయిన కాంప్లెక్సు

కోవెలకుంట్ల,నవంబరు 29,ప్రభాతవార్త : పాండు రంగ స్వామి కాంప్లెక్సు పైన ఉన్న దాత అయిన బిసి జనార్ధనరెడ్డి పేరు తొలగింపుపై పట్టణంలో ఎక్కడ చూసిన ఒకటే చర్చ జరుగుతోంది. వివరాలలోకి వెళ్లితే కోవెలకుంట్ల పట్టణ ప్రజల ఇలవేల్పు అయిన పాండురంగ స్వామి ఒక పాడు 650ఎకరాలకు పైగా మాణ్యాలుండేవి ఈ భూములను వివిధ కుల వృత్తుల వారు సాగు చేసుకుని స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో స్వామికి సేవలు అందించాలని కులాల వారిగా భూములు వ్రాసి ఇచ్చారు. అయితే తీసుకున్న వారు భూస్వాములు దనవంతులు అయ్యారు. కాని స్వామి ఏమీ లేని వాడుగా మిగిలాడు. దీనితో ప్రతి ఏడాది వైశాఖ మాసములో జరిగే బ్రహ్మోత్సవాలు కూడా చందాలు వసూలు చేసేకుని జరుపుతున్నారు.దీనితో ఇక్కడిక సిఐగా వచ్చిన వ్యక్తి పాండురంగడు కళలో కనిపించ ఏమి చెప్పాడో కాని అలయంనకు అనుసందానముగా స్థలాలు కాంప్లెక్సు నిర్మాణము చేపట్టాలని తలించి దాతల సహకారములో చందాలు వసూలు చేయించి ఒక కమిటిని కూడా ఏర్పాటు చేయించారు.దీనితో స్వామి పేరున కాంప్లెక్సు నిర్మాణాలు జరిగాయి అలాగే అలయం ముంగిట సుందరమైన పార్కు కూడా ఏర్పాటు చేశారు అందులో 2018సంవత్సరముల బిసి యంయల్ఎగా ఉన్న సమయంలో జనార్ధనరెడ్డి రూ 12లక్షలు విరాళం అందించారని కమిటి మెంబరు గడ్డంరామకృష్ణారెడ్డి చెప్పారు. దీనితో అలయం పక్కనే నిర్మిణము చేపట్టిన కాంప్లెక్సుకు పాండురంగ స్వామి షాపింగ్ కాంప్లెక్సుతో పాటు దాని కింది బాగానే నిర్మాణమునకు సహకరించిన దాతగా మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి పేరును పొందు పరచారు.ఈ కాంప్లెక్సుతో పాటు సంత మార్కెట్ వద్ద ఉన్న అరుగులమీద కూడా దుఖాణాల సముదాయానికి నిర్మించారు.దీనికి ఎలాంటి పేరు పెట్టలేదు. ఈ దుఖాణాల బాడుగలతో దేవాలయంలో ఖర్చులు ఇతర వాటికి కమిటి ఉపయోగిస్తున్నామని అయన చెప్పారు.. అయితే ఉన్నంటుండి గత మూడు రోజు క్రితము కాంప్లెక్సుకు ఉన్న పేరునే పూర్తిగా తుడిపేశారు. అక్కడ ప్రస్తుతము ఎలాంటి పేరు లేదు. చివరకు పాండురంగస్వామి పేరు కూడా లేకుండా బోసిగా ఉంది.అసలు అక్కడ ఉన్న పేరు ఎవరు తొలించారు.ఇది అదికార పార్టి నాయకుల పనేమోనని అనుమానము వ్యక్తం చేశారు. 5సంవత్సరాలు ఊరకుండి ఇప్పుడు ఉన్నటుండి ఎవరు దానిని తొలగించారు. అనేది ప్రస్తుతము పట్టణంలో చర్చగా మారిందన్నారు. ఈవిషయం నలుగురు కూర్చున్న చోట టీ దుఖానాల వద్ద వ్యాపార సముదాయాల వద్ద ఇదే చర్చ జరుగుతుందని చెప్పారు. ఇంతకి కోవెలకుంట్లలో ఏమి జరుగు తుందని అయన ప్రశ్నించారు. ఇలా అర్థిక సహాయం చేసిన వారి పేర్లు వ్రాసి తొలగిస్తే రాబోవు కాలంలో విరాళాలు ఇవ్వడానికి ఎవరైన ముందుకు వస్తారా అంటు అయన అవేదన వ్యక్తం చేశారు.

బనగానపల్లెలో వింత సంఘటన

- వేపవృక్షంలో అమ్మవారు తల్లి సాక్ష్యాత్కారం - భక్తుల పూజలు

బనగానపల్లెరూరల్,నవంబర్29,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణం తెలుగుపేటలో బెస్తవారు ఎక్కువగా నివసించే ప్రాంతంలో వారి కులదైవమైన గంగమ్మతోపాటు గ్రామదేవతలైనా బంగారమ్మ,మారుతమ్మ విగ్రహ రూపంలో పూజలందుకుంటున్నారు.అయితే అకస్మాత్తుగా బెస్త బెల్లం నాగరాజు,నాగమునియమ్మ దంపతులు నివాసముంటున్న ఇంటికి ఎదురుగా ఉన్న వేప వృక్షం పై అమ్మోరు తల్లి ప్రతిరూపం దర్శనమిచ్చింది.ఈ విషయమై ఆ ఇంటివారు మాట్లాడుతూ తాము కొన్ని అనారోగ్య సమస్యల కారణంగా ప్యాపిలికి చెందిన అరవ జానకమ్మ అనే మహిళను సంప్రదించామన్నా రు. అయితే ఆమె ఒంట్లోకి వచ్చి మక్కుపోగు పెద్దమ్మ మీరు ఇంత దూరం ఎందుకు వచ్చారు మీ ఇంటికి ఎదురుగా ఉన్న వేపచెట్టులో ఐదు నెలల క్రితమే నేను వెలిశానని చెప్పడం జరిగిందన్నారు.దీనితో వారు తిరిగి తమ నివాసం చేరుకుని వేపచెట్టును పరిశీలించడంతో అమ్మవారి ప్రతిరూపం స్పష్టం అగుపించడంతో స్వయాన పెద్దమ్మ తల్లి తమ ఇంట వెలిసిందని ఆ రూపానికి వెండి కన్నులు,ముక్కు పోగు,చెవులు చేయించి పూజలు నిర్వహిస్తున్నారు.ఈ వింత సంఘటన తెలిసి స్తానిక ప్రజలు ప్రధానంగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారి ప్రతిరూపానికి పూజలు నిర్వహిస్తున్నారు.స్థానికులు కూడా ఆ వృక్షం పై ఉన్న ప్రతిరూపం స్వయంగా ఆ అమ్మవారి ప్రతిరూపమేనని నమ్ముతున్నమన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి షష్టి

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్29 ,ప్రభాతవార్త : మార్గశిర శుద్ధ షష్టిని పురస్కరించుకోని మంగళవారంనాడు సుబ్రహ్మణ్యషష్టి మహోత్సవం నిర్వహించబడింది.ఈ ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణేశ్వరస్వామివారికి(కుమారస్వామి)విశేష అభిషేకం,విశేష అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదే విదంగా శ్రీసుబ్రహ్మణ్యహోమం కూడా జరిపించబడింది.ఈ హోమంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న పాల్గొన్నారు.కాగా లోక కల్యాణం కోసం ప్రతి మంగళవారం,షష్టి మరియు కృత్తికా నక్షత్రం రోజులలోసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం నిర్వహించబడుతోంది.అదే విధంగా ప్రతిరోజు కూడా ఆర్జితసేవగా వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యశ్వర కల్యాణం జరిపించబడుతోంది.సుబ్రహ్మణ్యషష్టిని పురస్కరించుకుని ఈ పూజాదికాలతో పాటు హోమం కూడా నిర్వహించబడింది.

శనగల బసవన్నస్వామివారికి విశేష పూజ

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్29 ,ప్రభాతవార్త : లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వర స్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేద పండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

ఎయిడ్స్‌పై అవగాహన

నంద్యాల హాస్పటల్, నవంబరు 29, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ నంద్యాల జిల్లా వారు కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా, హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు సర్పంచ్ ఓబులేసు సమక్షంలో నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి గ్రస్థుల పట్ల వివక్ష, చిన్నచూపు లేకుండా ఎలాగు సమాజంలో కలిసి జీవించాలి అదేవిధంగా క్షయ, సుఖ వ్యాధులు, కండోమ్ యొక్క ఉపయోగాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో పంచాయితీ సెక్రటరీ అక్బర్,చైల్డ్ ఫండ్ ఇండియా సూపర్‌వైజర్ మీరమ్‌రెడ్డి, లింకు వర్కర్ సంపత్, శంబు ప్రసాద్, కళాజాత తదితర బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- సర్పంచ్ చలవాది రంగమ్మ

హొళగుంద,నవంబరు 29,ప్రభాతవార్త : సచివాలయ సిబ్బంది,వాలంటరీలు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మేజర్ గ్రామ పంచ

శ్రీశైలక్షేత్రపాలకుడికి ప్రధోషకాల అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్29,ప్రభాతవార్త శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేష స్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్ విడుదల

వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త : స్థానిక బొమ్మన శివశంకర్‌రెడ్డి స్వగృహంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్‌ను మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఈ పోస్టర్‌ను విడుదల చేశామన్నారు. డిసెంబర్2 నుంచి ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ చేపట్టనున్నామన్నారు. త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. వైకాపా ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు నష్టపోతున్నారన్నారు. వారందరు మాతో కలిసి పోరాడేందుకు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ జడ్పీటిసి ఐజయ్య, రామచంద్రనాయుడు, ఎం.బజారు, సర్పరాజపురం క్రిష్ణ, సూదేపల్లి శేఖర్‌గౌడ్, చిన్నగోపాల్‌గౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వాలెంటీర్ మృతి

నివాళీలు అర్పిస్తునన ఎమ్మేల్యే

నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త: పట్టణంలోని 1వ సచివాలయ పరిధిలో విధుల నిర్వర్తిస్తున్న కాటెపోగు ప్రవల్లిక అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మేల్యే తోగూరు ఆర్థర్ మృతదేహాన్ని సంధర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పిం చారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. వార్డులో ఆమె అంధించిన సేవలను ఎమ్మేల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌షుకూర్, కౌన్సిలర్ ధర్మారెడ్డి, వైకాపా నాయకులు పాఆల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్ఈకి

ఫోన్‌లో సమస్యలు వింటున్న ఎస్సీ ఎం.ఉమాపతి

13 వినతులు

కర్నూలు జిల్లా పరిషత్, నవంబర్ 29,ప్రభాతవార్త : ఏపి ఎస్పీడిసిఎల్ ఎస్సీ కార్యాలయంలో ఏస్సీ ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించినడయల్ యువర్ విద్యుత్ ఎస్సీ కార్యక్రమానికి 13 ఫోన్ కాల్స్ వచ్చినట్లు ఎస్సీ ఎం.ఉమాపతి తెలిపారు. ఇందులో ప్రధానంగా బిల్లులకు సంబంధించి 2, విద్యుత్ లైన్లకు సంబంధించి 5, స్తంభాలకు సంబంధించి 2, తరచూ విద్యుత్ అంతరాయం గురించి 2 ఫోన్ కాల్స్ వచ్చాయని చెప్పారు. వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో పూర్తి చేయిస్తామని ఎస్ఈ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.ఇ. విజయభాస్కర్ పాల్గొన్నారు.

వెలుగోడు ఏఓగా సునీత

వెలుగోడు,నవంబర్ 28,ప్రభాతవార్త: వెలుగోడు మండల వ్యవసాయశాఖ అధికారిణిగా సునీత మంగళవారం అదనపు భాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆమె దొర్నిపాడు ఏఓగా పనిచేస్తుండగా వెలుగోడు వ్యవవసాయ అధికారిణిగా అధనపు భాధ్యతలు ఇసూత ఉన్నతాధికారులు ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండ చూస్తానని ఆమె తెలిపారు.

ప్రతిఒక్కరు హక్కుల గురించి తెలుసుకోవాలి ; సబ్ కలెక్టర్

కౌతాళం, నవంబర్29, ప్రభాతవార్త ; ప్రతిఒక్కరు హక్కుల గురించి తెలుసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కామవరం గ్రామంలో 'పౌరుల హక్కు దినోత్సవం' సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పౌరులు హక్కులు గురించి తెలుసుకుని వాటి ప్రయోజనాలను పొందాలన్నారు. దేశం పౌరుల చేతుల్లో ఉందని, పౌరులు తమ మేధాశక్తిని ఉపయోగించి దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు

రైతులు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతను గుర్తించాలి - సీనియర్ శాస్త్రవేత్తలు

బనగానపల్లె,నవంబర్29,ప్రభాతవార్త: రైతులు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతను గుర్తించి ఈ దిశగా అడుగులు వేయాలని పలువురు శాస్త్రవేత్తలు సూచించారు. మండలంలోని యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్త మరియు కేవీకే హెడ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీపీఎం నరేంద్ర అలాగే నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్, డాక్టర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీపీఎం నరేంద్ర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పంటలకు సంబంధించి సర్టిఫికేషన్ పద్ధతులను అలాగే వాటిలో ఎదురవుతున్న సమస్యల పై సిబ ్బ ంది మరియు రైతులకు అవగాహన కల్పించారు. మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో నేల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక ఇంచు నేల తయారవ్వడానిక వెయ్యి సంవత్సరాల సమయం పడుతుందన్నారు. అంతటి విలువైన నేలను రసాయన ఎరువుల వల్ల కోల్పోతున్నామని ఆయన తెలియజేశారు. నేలలో వానపాముల అభివృద్ధి పెంచి తద్వారా సేంద్రీ

సమావేశంలో మాట్లాడుతున్న కేవీకే హెడ్ ధనలక్ష్మి

య కర్బన శాతం పెంచాలని ఆయన సూచించారు. కేవీకే హెడ్ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరు ముందుగా పూర్తిస్థాయిలో వారి సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించి వాటి ఫలితాలను రైతులకు చేరేలా చూసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ఆచరిస్తున్న అనుభవజ్ఞులైన రైతులు వారి అనుభవాలను సమావేశంలో అందరితో పంచుకున్నారు. ఇందులో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేషనల్ ఫార్మింగ్ రాబోయే ఐదు సంవత్సరాలలో ఎలాంటి ఉంటుందన్న విషయాలు చర్చించారు. సీఅండ్‌సీఈ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవిగౌడ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు : ఎమ్మేల్యే ఆర్థర్

జూపాడుబంగ్లా, నవంబర్ 29, ప్రభాతవార్త: రాయలసీమ అభివ ృద్ధిని అడ్డుకుంటున్న చంద్రబాబు నాయుడుకు కు ఇవే చివరి ఎన్నికలు అని నందికొట్కూరు ఎమ్మేల్యే తొగూరు ఆర్థర్ అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లా లోని సచివాలయం-2 లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఇటీవల వైకాపా నాయకులు తిరుపాలు సతీమణి గుండె పోటుతో మ ృతి చెందడంతో ఆమె కుంటుంబాన్ని ఎమ్మేల్యే ఆర్థర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ కుటుబానికి ఎంతెంత లబ్ధి చేరుకుడం జరిగిందో వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన భాద్యత

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మేల్యే తొగూరు ఆర్థర్

అధికారులపై ఉందన్నారు. ఎమ్మేల్యే గడప గడపకు వెళ్లుతూ ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ ందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అధికారం కోసం అమలుకు నొచుకోని హామీలిచ్చి నేడు మళ్లీ కల్లబొల్లి మాటలు చెబుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సమాజంలో గౌరవంగా బతకాలని, అవినీతి, లంచగొండితనంకు ఆస్కారం లేని తమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీసీ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి చెరుకుచెర్ల రఘురామయ్య, తహశీల్దార్ పుల్లయ్యయాదవ్, సిఐ సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మణిమంజరి, సర్పంచ్‌లు మోటు బాలయ్య, బాలమద్దిలేటి, ఎంపిటిస్సీ సభ్యులు మోతే వెంకటమ్మ, ఏఓ కృష్ణారెడ్డి, ఏఈలు బషీర్, నాగేంద్ర, శ్రీనాథ్, ఎపిఎం అంబమ్మ, వైకాపా నాయకులు జంగాల పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరకొచ్చాయి

- "ఇదేం కర్మ" బూత్ లెవెల్ ఇన్‌చార్జీలతో సమావేశం
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల, నవంబరు 29, ప్రభాతవార్తః రాష్ట్రానికి ఇదేం కర్మ అనుకునే పరిస్థితి తీసుకువచ్చింది ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందని ప్రజలతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రైవేట్ హోటల్‌లో ఇదేం కర్మ కార్యక్రమాన్ని బూత్‌లెవెల్ కమిటీ సభ్యులతో నిర్వహాంచారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు శిల్పా కుటుంబంతో ఇదేం కర్మరా బాబు అని ప్రజలు, ప్రతిపక్షం వాపోతున్నారని పేర్కొన్నారు. టిడిపి అదిష్టానం అదేశాల మేరకు డిసెంబరు 1 నుంచి ఇదేం కర్మ రాష్ట్రానికి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లెందుకు ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలన్నారు. ప్రతిపక్ష నేతలను కార్యకర్తలను ఏదోరకంగా వేదిస్తున్నారని వారి అర్థికవనరులు దెబ్బతియడం కోసం అక్రమ కేసులు బనాయిస్తున్నారని అరోపించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా

వైసీపీ నేతలను పారద్రోలి 2024 లో చంద్రబాబును ముఖ్య మంత్రిగా చేసుకోవాలని అందుకు ప్రతికార్యకర్త సిద్దంగా ఉండాలని ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగడుతూ ప్రజల అభిష్టానికి అనుగుణంగా టిడిపి కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. పెరిగిన ధరలతో పాటు అర్టీసి బస్సుచార్జీలు వంటి వాటిపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను టిడిపి పార్టీ కార్యకర్తలకు ప్రజల వద్దకు పంపి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కేసులకు భయపడేది లేదని రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీని తరిమికొట్టి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురవేయాలని సూచించారు. సమావేశంలో టిడిపి పార్టీకార్యకర్తలు, టిడిపి నేతలు బూత్‌లెవెల్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

ఎలాంటి అనుమతులు లేకుండా.. ఐదు అంతస్థుల భవన నిర్మాణం సాధ్యమా?

- భవనం పడగొట్టకపోతే నిరాహారదీక్ష చేస్తా -కౌన్సిలర్ శపథం
- అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం

సమావేశంలో కౌన్సిలర్లు

నంద్యాల విద్య, నవంబరు 29, ప్రభాతవార్తః నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం కౌన్సిల్‌హాల్‌లో నిర ్వహించారు. చైర్మన్ మాబున్నిసా అధ్యక్షతన అజెండాలోని అంశాలను 11 అంశాలను అమోదం తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతుండగా అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అధికార వైసీపీ కౌన్సిలర్లు టిడిపి కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు అరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం గమనార్హం. మూడున్నర సంవత ్సరాల తరువాత పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఓవర్‌బ్రిడ్జిపై రోడ్డు నిర్మాణం, పట్టణ అదునీకరణ, సర్వేపలి రాధాకృష్ణ పార్కు వంటి అంశాలను వైసీపీ కౌన్సిలర్లు ప్రస్తావించారు. దీనికి కౌంటర్‌గా టిడిపి కౌన్సిలర్లు మూడున్నర సంవత ్సరాలుగా కుందూనది బ్రిడ్జి వంతెన నిర్మాణం అగిపోయిందని అమృతపథకం టిడిపి హాయంలో 90 శాతం పూర్తిచేస్తే ఈప్రభుత్వం 10 శాతం కూడ పూర్తిచేయలేదని అరోపించారు. కౌన్సిలర్ అయిన ఎమ్మెల్యే సతీమణి నాగినిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గత మూడు నెలల క్రితం కౌన్సిల్ సమావేశానికి హాజరయినప్పుడు సంక్రాంతి నాటికి అమృతపథకం పూర్తి చేస్తామని చెప్పారని దాని ప్రకారం చేస్తామన్నారు. పట్టణంలో బయటి ప్రాంతంలో రోడ్డుప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చిన్నారులు సైతం ప్రమాదాల్లో మరణిస్తున్నారని దీనికి పరిష్కారం చూడాలని కౌన్సిల్‌కు సూచించారు. 12 వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కౌన్సిల్ సమావేశంలో మావార్డులో ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు అంతస్థుల భవనాన్ని నిర్మించారని మా వార్డులో నాకు తెలియకుండా ఎంత డబ్బులు వసూలు చేసి భవనాలకు అనామతుగా అనుమతులు ఎలా ఇచ్చారంటూ ఆ వసూల్‌రాజ వ్యక్తి ఏవరో తెలపాలంటూ సభాముఖంగా ప్రశ్నించారు. ఈభవనాన్ని పడగొట్టకపోతే నిరాహారదీక్ష చేస్తానని సభ ముందు ప్రకటించారు. ఐదు అంతస్థుల భవనం నిర్మిస్తుంటే మున్సిపల్ అధికారులకు కనబడలేదా? ప్లాన్‌లేదు, అనుమతి లేదు మరి ఎలా కడుతున్నారంటూ వాటికి రంగులు కూడ వేస్తున్నారంటూ ప్రశ్నించారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ దానిపై చార్జీషీట్ దాఖలు చేశామని కోర్టులో ఉండగా మేం ఎలాంటి చర్యలు తీసుకోలేమని కోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. అధికారపక్ష కౌన్సిలర్లు, ప్రతిపక్ష కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

టిటిడి సేవలు అభినందనీయం - ఎంపీ పోచా

పూజ నిర్వహిస్తున్న ఎంపీ పోచా

బండిఆత్మకూరు, నవంబరు 29, ప్రభాతవార్తః తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న సేవలు అభినందనీయమని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో దేవాలయాలు లేని చోట్ల తన సొంత నిధులతో నిర్మాణాలు చేపట్టడం మంచినిర్ణయమన్నారు. మండలంలోని కాకనూరు గ్రామంలో ఎస్టీ కాలనీలో టిటిడి రూ.10 లక్షల నిధులతో సమరసతా సేవా ఫౌండేషన్ అధ్వర ్యంలో చేపడుతున్న దేవాలయ నిర్మాణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిపి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని దేవాలయాల ద్వారా గ్రామాల్లో భగవత్‌సేవా, హిందూ ధర్మనిష్ఠి పెంపొందించడానికి టిటిడి పాలక మండలి నిర్ణయం తీసుకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా హిందూ మతాన్ని అభివృద్ధి చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, దేరెడ్డి పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పరమేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జక్కం శివారెడ్డి, రాయలసీమ ధర్మ ప్రచార సభ్యులు ఈశ్వర్‌రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ అపర్ణదీపిక, సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ; ఎమ్మెల్యే కాటసాని

- ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్టి వేడుకలు
- స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

పాణ్యం, నవంబర్29, ప్రభాతవార్త ; సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి జన్మదినం షష్టి వేడుకలను ఘనంగా ఆలయ కార్యనిర్వహణాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేకువజామునే ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్యస్వామి, నారాయణస్వామి, సురేష్‌స్వామి, కిట్టయ్యస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి నమ్మకచమక సూక్తంతో పంచామృతాభిషేకం, పలు విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో అర్చకులు, ఆలయ ఈఓ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు విశేష పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ మండలంలో ఎమ్మెల్యే దంపతులను అర్చకులు, ఈఓ రామకృష్ణ పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ ఆవరణలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వచ్చిన భక్తాదులకు దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్బయ్యశర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు, బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సిడిపిఓ

నందికొట్కూరు,నవంబర్ 28,ప్రభాతవార్త: మహిళలకు, కిషోర బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలని నందికొట్కూరు ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు సి.డి.పి.ఓ.,కోటేశ్వరీ అన్నారు. మంగళవారం స్తానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ నంద్యాల ఆధ్వర్యంలో లింగ వివక్షతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.డి.పి.ఓ. మాట్లాడుతు సమాజంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా నాంది పలకాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 25వ తేదీ నుండి డిషంబర్ 10 వరకు మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింంపులు యూటీంగ్‌లు మరియు విక్షతను అరికట్టడానికి నంద్యాల జిల్లాలో వీటిపై అవగాహన కలిగించడానికిగాను ప్రచార వాహానాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారన్నారు. అందులో బాగంగా ప్రతి రోజు మహిళలకు, కిషోర బాలికలకు, బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానంగా వివక్షత అనేది బాలిక పుట్టినప్పటి నుండే ప్రారంభమవుతుందని అందుకే చట్టాలపైన అవగాహన ఉండాలని తెలిపారు. మహిళలకు ఉన్న హక్కులను చట్టాలను పరిరక్షించడానికి భద్రత కల్పించడానికి ప్రత్యేక మహిళా కమీషన్, మహిళా పోలీసు స్టేషన్లు, న్యాయసేవా సాధికారిత సంస్థలు పనిచేస్తున్నాయని, ఈ సంస్థల వలన సత్వరమే భద్రత కల్పించబడుతుంని ఆమె తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణాధికారి శారద మాట్లాడుతు మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, అత్యాచారాలను నిర్మూలించడానికి ఎన్ని చట్టాలు ఉన్న వాటిపై అవగాహన ఉండాలని ఆమె తెలిపారు. ప్రొటెక్స్‌న్ అధికారిణి పద్మా, కౌన్సిలర్ నాగేశ్వరరావు, సోషెల్ వర్కర్ నరసింహ్మలు, శ్వేతకీర్తి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల్లో జగనన్న క్రీడా సంబరాలు

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్సీ

నంద్యాల క్రైం, నవంబరు 29, ప్రభాతవార్తః నంద్యాలోని పద్మావతీనగర్‌లో జిల్లాస్థాయి పోటీలు జిల్లా క్రీడాసాధికార సంస్థ స్పోర్ట్స్ జగనన్న క్రీడా సంబరాలను ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి ఎంఎన్‌వి రాజు తెలిపారు. నంద్యాల జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల జట్లతో నిర్వహించబడును పోటీలు కబడ్డీ మహిళలు మరియు పురుషులకు, వాలిబాల్ క్రికెట్ ఆటలు జరుపబడనని తెలిపారు. ఈనెల 29,30 తేదిల్లో నిర్వహించబడునని జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపిక చేసినటువంటి జట్టుతో జిల్లాస్థాయిలో పాల్గొంటారని మొదటిస్థానం కైవసం చేసినటు వంటి అసెంబ్లీ నియోజకవర్గం జట్టును జోనల్‌స్థాయికి పంపబడునని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా క్రీడాకారుల సంస్థ అధికారులు, వైసీపీ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, సాయిరాంరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ సింహాగర్జనకు వేలాదిగా తరలిరండి

మాట్లాడుతున్న రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డితో వైకాపా నాయకులు

వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త : కర్నూలు నగరంలోని ఎస్టీబిసి కళాశాల గ్రౌండ్ ఆవరణలో డిసెంబర్ 5న నిర్వహించే రాయలసీమ సింహాగర్జన కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆయన మండల వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ప్రాంతాల వారు అభివృద్ధి చెందాలనే మంచి ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమరావతి, విశాఖపట్టణం, కర్నూలును రాజధానులుగా చేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక ఒప్పందం ప్రకారం కర్నూలును న్యాయరాజధానిగా ప్రకటించడం మనందరికి మేలన్నారు. అయితే ఇది నచ్చని చంద్రబాబునాయుడు, ప్రతిపక్షాల నాయకులు కోర్టులకు వెళ్లి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. కర్నూలుకు న్యాయరాజధాని రావడాన్ని అందరు స్వాగతిస్తున్నారన్నారు. 3 ప్రాంతాల అభివృద్ధితో పాటు కర్నూలుకు న్యాయరాజధాని ప్రకటన ఒక్క వైకాపా పార్టీకి చెందింది కాదని మనందరి కోసమన్నారు. అన్నివర్గాల ప్రజలు, విద్యారులు, అన్ని జెఏసిలు కర్నూలులో జరిగే రాయలసీమ సింహాగర్జనకు తరలిరావాలని ఆయన కోరారు. ఏదైనా సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవాలన్న అది వైఎస్సార్ కుటుంబానికే చెల్లు అని ఆయన అన్నారు. ఈ